విశాలాంధ్ర
శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా



విశిష్ట సేవా పురస్కార గ్రహీతలకు అభినందనలు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం గణతంత్ర దినోత్సవ వేడుకలలో విశిష్ట సేవా పురస్కారాలను పొందిన విఎస్‌యు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్స్ వాలంటీర్లు కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందుకున్నారు. వారిని ఉపకులపతి ఆచార్య జియంసుందరవల్లి విక్రమసింహపురి యూనివర్సిటీసేవా పథకం ఆధ్వర్యంలో ఐదుగురు ప్రోగ్రాం ఆఫీసర్స్ కు ఐదుగురు వాలెంటెన్స్ కు ఉత్తమ సేవ లు అందించినందుకు ఈ సంవత్సరం గణతంత్ర వేడుకలలో కలెక్టర్ చక్రధర్ బాబు చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందించారు. ఈ సందర్భంగా ప్రశంసా పత్రాలు పొందిన ప్రోగ్రామ్ ఆఫీసర్స్ వాలంటీర్స్ ను యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జి.ఎం సుందరవల్లి అభినందించారు. వీరు మాట్లాడుతూ విద్యార్థులలో సేవా దృక్పథం, సామాజిక స్పృహ పెంపొందించాల్సిన బాధ్యత ప్రోగ్రామ్ ఆఫీసర్స్ మీద ఎంతైనా ఉందని తెలియజేశారు. జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో నిర్వహించే ఏ కార్యక్రమంలోనైనా యూనివర్సిటీ పూర్తి సహాయ సహకారాలు అందిస్తారని తెలిపారు. రిజిస్ట్రార్ ప్రొఫెసర్ రామచంద్రా రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులలో జాతీయత భావాన్ని పెంపొందించడంలో యూనివర్సిటీ ఎల్లవేళలా ముందు ఉంటుందని, దీనికి మా అందరి సహకారం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఉదయ్ శంకర్ మాట్లాడుతూ మేడంసహకారంతోనే యూనివర్సిటీ స్థాయిలో జాతీయ సేవా పథకాన్ని ముందుకు తీసుకు వెళ్తున్నామని ఇందులో మేడం గారి సహకారం మరువలేని కొనియాడారు. దీనికి యూనివర్సిటీ అందుకుంటున్న ప్రశంసలే నిదర్శనమని తెలిపారు. ఈ క్రమంలో అవార్డు గ్రహీతలైన జానకి రామ్ ఇంగ్లీష్ లెక్చరర్ (జూనియర్ కళాశాల వెంకటగిరి), వెంకట ప్రసాద్ ఎనామిక్స్ లెక్చరర్ (విడవలూరు డిగ్రీ కళాశాల), దివ్య తెలుగు లెక్చరర్ (దొడ్ల కౌసల్యమ్మ ప్రభుత్వ మహిళా కళాశాల), మంజునాథ్ రెడ్డి బోటనీ లెక్చరర్ (వెంకటగిరి డిగ్రీ ప్రభుత్వ కళాశాల), యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఉదయ్ శంకర్ గారిని ప్రశంసించారు. వాలంటీర్స్ నవ్య, సాయికుమార్, పృథ్వీరాజ్ సూర్య తేజ,ప్రియాలనుఅభినందించారు.

రాష్ట్ర హోదా విషయం పక్కనపెట్టి
చీకటి జీవోలను తెస్తున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి

బస్సు యాత్రలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఈశ్వరయ్య

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: హోదా విషయంలో విఫలమైన జగన్ ప్రభుత్వం జీకటి జీవోలను తెస్తోందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఈశ్వరయ్య బస్సు యాత్రలో అన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా తీసుకొని వస్తానని తనకు పూర్తిస్థాయి మెజారిటీ ఇవ్వాలని ఎన్నికల ముందు జగన్మోహన్ రెడ్డి ప్రజల వద్దకు వచ్చి అడిగిన విషయాన్ని నేడు పూర్తిగా విస్మరించారని కేవలం తన పదవి కోసం తనపై ఉన్న కేసులను రక్షించు కేసుల నుండి రక్షించుకునేందుకు కేంద్రంలోని బిజెపికి తొత్తుగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వ్యవహరిస్తున్నారని గుజ్జుల ఈశ్వరయ్య అన్నారు. బస్సు యాత్రలో భాగంగా శుక్రవారం సాయంత్రం నెల్లూరు నగరంలోని విఆర్సి మైదానం వద్ద గల అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వం ప్రత్యేక హోదా విషయంపై కానీ విభజన హామీల విషయంలో కానీ ప్యాకేజీల విషయంలో కానీ అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర హక్కుగా ఉన్న విశాఖ ఉక్కును ప్రైవేటుపరం చేయడం విషయంలో కానీ నిమ్మకు నినెత్తినట్లుగా ఉందని ఆయన విమర్శించారు. ప్రత్యేక హోదా కోసం యువజన విద్యార్థులు బస్సు యాత్ర ప్రారంభిస్తూ తమ గళాన్ని వినిపించేందుకు ప్రయత్నం చేయగా దానిని కూడా రాష్ట్ర ప్రభుత్వం అడ్డుకుందన్నారు. అయితే కోర్టు ఉత్తర్వులు ద్వారా ఈ రోజు యాత్రను యువజన విద్యార్థులు సాగిస్తున్నారన్నారు. రాష్ట్రంలోని రాజ్యసభ సభ్యులు పార్లమెంటు సభ్యులు శాసనసభ్యులు ఎవ్వరూ రాష్ట్ర విభజన గురించి మాట్లాడకపోవడం చూస్తుంటే వారికి రాష్ట్రం మీద రాష్ట్ర ప్రజల మీద అసలు గౌరవం అభిమానం ఉన్నాయా? లేదా? అనేది స్పష్టం చేయాల్సిన అవసరం వుందన్నారు. నేడు నెల్లూరు జిల్లాలో ఉన్న ఏకైక ప్రభుత్వ రంగ సంస్థ అయిన దామోదర సంజీవయ్య విద్యుత్ పవర్ ప్లాంట్ ను ప్రైవేట్ పని చేసి ఆదాని వర్గానికి అంటగట్టాలని రాష్ట్ర ప్రభుత్వం చూస్తోందని ఈ విషయంపై రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న మొండి వైఖరిని తక్షణమే విడనాడాలని ఆయన కోరారు. ప్రజాస్వామ్యంలో ప్రజల హక్కులను కాలరాసే విధంగా జీవో నెంబర్ ఒకటిని తీసుకు వచ్చి తద్వారా రాజ్యాంగాన్ని భ్రష్టు పట్టిస్తున్న ఈ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాల్సిన అవసరం ఎంతైనా

ఉందన్నారు. ఈ పోరాటంలో ముఖ్యంగా యువజన విద్యార్థులు ముందుకు రావాలని తద్వారానే ఈ రాష్ట్రంలో జరుగుతున్న ప్రజా వ్యతిరేక విధానాలను

ఎదుర్కొనేందుకు సంసిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు లెనిన్ రాజేంద్ర, సీపీఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య ఎఐవైఎఫ్ నెల్లూరు జిల్లా కన్వీనర్ ఎస్.కె మున్నా సీపీఐ జిల్లా నాయకులు సిరాజ్ , శాసన మండలి సభ్యులు బాలసుబ్రమణ్యం, డివైఎఫ్ఐ రాష్ట్ర నాయకులు రామన్న ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ప్రసన్నకుమార్పి డి ఎస్ యు రాష్ట్ర నాయకులు వీరేంద్ర,"సిపిఎం జిల్లా జిల్లా కార్యదర్శి మూలం రమేష్, మాదాల వెంకటేశ్వర్లు నాగేశ్వరరావు పలు ప్రజా సంఘాల నాయకులు యువజన విద్యార్థి సంఘ కార్యకర్తలు పాల్గొన్నారు. తొలిత బస్సు యాత్రకు నెల్లూరు నగర సరిహద్దులు అయిన అయ్యప్ప గుడి వద్ద జిల్లా కన్వీనర్ మున్నా ఆధ్వర్యంలో భారీ స్కూటర్ ర్యాలీగా వెళ్లి వారికి స్వాగతం పలికారు అనంతరం ర్యాలీగా నెల్లూరు నగరంలోని వేదయపాలెం ఆర్టీసీ బస్టాండు ఏసీ మార్కెట్ మీదుగా విఆర్ కాలేజీ సెంటర్ కు ఈ బస్సు యాత్ర చేరుకుంది. అక్కడ బహిరంగ సభ నిర్వహించారు.

పంచాయతీ కార్యదర్శులతో డిఎల్ పిఓ సమావేశం

విశాలాంధ్ర- నెల్లూరు: మండల కేంద్రమైన కలిగిరిలో మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో కావలి డివిజినల్ పంచాయతీ అధికారి ఎస్. ఆదినారాయణ ఆధ్వర్యంలో పంచాయతీ కార్య దర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ పంచాయతిలో ఆర్థిక వనరులు అయిన ఇంటి పన్నులు ప్రతి పంచాయతీ లో ఫిబ్రవరి నేల చివరికి 100 శాతం వసూళ్లు చేయాలని, జగనన్న స్వచ్ఛ సంకల్పం పనులలో పురోగతి సాధించాలి అని, అనధికారిక లే అవుట్ లపై చర్యలు తీసు కోవాలని, స్వామిత్వ పనులు పూర్తి చెయ్యాలని, ప్రతి సచి వాలయం లో స్పందన కార్యక్రమం విధిగా నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశారు. అలసత్వం ప్రదర్శించే కార్యదర్శులు పై చర్యలు తప్పవని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ ఆర్. కళాధర్, మండల విస్తరణ అధి

తహశీల్దార్ కు అభినందనలు

విశాలాంధ్ర - కావలి : 74వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా గురు వారం నెల్లూరులో నిర్వ హించిన కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభా పురస్కారాన్ని కావలి తహశీల్దార్ కె.మాధవ రెడ్డి జిల్లా కలెక్టర్ కె.వి. ఎన్.చక్రధర్ బాబు చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం నాయీబ్రాహ్మణ సంఘం నేత పెను బాపల వెంకటేశ్వర్లు తహశీల్దార్ ను కలసి అభినందనలు తెలిపారు. ముమ్ముందు కూడా ప్రజలకు మెరుగైన సేవలు అందించి ప్రజాభిమానం చూరగొనాలని అన్నారు.

గ్రామ సభ నిర్వహించిన తహశీల్దారు

విశాలాంధ్ర-మర్రిపాడు: అల్లంపాడు రెవెన్యూ సర్వేనెంబర్ 528 భూ సమస్యపై పరిష్కారం కోసం ఆర్డిఓ ఆదేశాలతో తహశీల్దారు హేమంత్ కుమార్ మర్రిపాడు గ్రామ సచివాలయంలోశుక్రవారం గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా 528 సర్వే నెంబర్ ఎవరి ఆధీనంలో ఉందో. సాగు చేసుకుంటున్నారో గ్రామస్థులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఫీల్డ్ మీదకు వెళ్లి పరిశీలించి నివేదిక తయారుచేసి పై అధికారులకు పంపించడం జరుగుతుందని తెలిపారు. ఈ గ్రామ సభలో సర్పంచ్ టీబీ జాన్,ఆర్ఐ సురేంద్ర, వీఆర్వో హజరత్తయ్య, పాల్గొన్నారు .

టీడీపీ సీనియర్ నాయకుడు గుండెపోటుతో మృతి

విశాలాంధ్ర-మర్రిపాడు: మండల పరిధిలోని పెగలపాడు గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకుడు డబ్బుగోట్టు వెంగ య్య 70 శుక్రవారం ఉదయం టీ తాగి ఇంటికి వెళ్లడంతో ఒకసారి గుండె స్టాక్ వచ్చి బిపి డౌన్ అయి సొమ్మసిల్లి పడిపోయాడని కుటుంబ సభ్యులు తెలిపారు. హుటాహుటిన తమ సొంత వాహనంలో మర్రిపాడు ప్రైవేటు వైద్యశాలకు తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారన్నారు.దీంతో ఆ కుటుంబం శోకసముద్రంలో మునిగిపోయింది.

అంకమ్మ దేవాలయ పునర్నిర్మాణానికి రూ.55,721 వితరణ

విశాలాంధ్ర- నెల్లూరు: కందుకూరు పట్టణంలోని గ్రామదేవతలలో అగ్రగామి శ్రీ అంకమ్మ తల్లి దేవాలయ పునర్నిర్మాణ పనులు స్థానిక శాసనసభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి ఆధ్వర్యంలో శరవేగంగా జరుగుతున్నాయి. అంకమ్మ తల్లి దేవాలయ పునర్నిర్మాణానికి దాతలు భక్తులు సహకరించాలని ఎమ్మెల్యే పిలుపుమేరకు స్పందిస్తూనే ఉన్నారు. దీనిలో భాగంగా శుక్రవారం గుమ్మళ్ల మాల్యాద్రి ధర్మపత్ని వెంకటలక్ష్మి 25,116 రూపాయలు కనమర్లపూడి రవిశంకర్ ధర్మపత్ని వెంకట శిరీష లక్ష్మి 25,116 రూపాయలు గ్రామ్ బంగారం కీ పబ్బిశెట్టి వరద రాజా ధర్మపత్ని కమల 5,721రూపాయలు ఆలయ పునర్నిర్మాణ కమిటీ సభ్యులు కొండూరి వసంతరావు, వెంకటరెడ్డి, ఆవుల మాధవరావు లకు అందజేశారు. ఈ సందర్భంగా మానుగుంట మహీధర్ రెడ్డి మాట్లాడుతూ వారికి, వారి కుటుంబ సభ్యు లకు అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆకాం క్షించారు.

లోకేష్ పాదయాత్ర విజయవంతం కోసం సర్వమత ప్రార్థనలు

విశాలాంధ్ర- నెల్లూరు: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర విజయవంతం కావాలని కోరుతూ కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావుసూచనలతో పార్టీ నాయకులు ,కార్యకర్తలు శు క్రవారం సర్వమత ప్రార్థనలు నిర్వహిం చారు. పట్టణ కమిటీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో ముందుగా స్కందపురి సోమేశ్వర స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎలాంటి విఘ్నాలు కలగకుండా 400 రోజులపాటు లోకేష్ పాదయాత్ర కొనసాగాలని కోరుకుంటూ 108 కొబ్బరికాయలు కొట్టారు. అనంతరం పెద్ద బజారులోని దర్గా, టౌన్ చర్చి లో కూడా నేతలు ప్రార్థనలు నిర్వహించారు. పాదయాత్ర తొలిరోజున అకస్మాత్తుగా అనారోగ్యం పాలైన హీరో నందమూరి తారకరత్న త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాల్లో పట్టణ పార్టీ అధ్యక్షుడు మల్లేశ్వరరావు తో పాటు రాష్ట్రకమిటీ నాయకులు చిలకపాటి మధు, చదలవాడ కొండయ్య, కూనం నరేంద్ర, భవనాసి వెంకటేశ్వర్లు, పార్లమెంట్ కమిటీ నాయకులు బత్తిన ఆదెమ్మ పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ

విశాలాంధ్ర- కోవూరు: తండ్రి కొమారి రెడ్డయ్య జ్ఞాపకార్థం తనయులు దా తృత్వంలో వం దలు మంది పేద విద్యార్థులకు మంగళవారం పుస్తకాలు, పేనాలు, అన్నదానం కార్యక్రమంను కోవూరు, పడుగుపాడు ప్రభుత్వం పాఠశాలలో పంపిణీ చేశారు. పిల్లలు చదువు ముఖ్యం అని వారి ఎదగాలన్నదే తమ చారిటబుల్ రెడ్డయ్య ట్రస్ట్ లక్ష్యం అని అధినేతలు కొమారి ప్రసాద్, శంకర్‌రులు అన్నారు. తన తండ్రి రెడ్డయ్య ఆశయాలను ఆదర్శంగా తీసుకొని ట్రస్టును ఏర్పాటు చేసి సొంత నిధులతో పేదల కు సాయం చేస్తున్నామని అన్నారు. మూడు సంత్సరాలు నుండి ఈ సేవ కార్యక్రమం లను నిర్వహిస్తామన్నారు. తమకు వస్తున్న కొద్ది పాటి ఆదాయంతో ట్రస్టు ద్వారా సేవలు అందిస్తుంటామని అన్నారు ఈ కార్యక్రమం లో నేతాజీ నగర్ పడుగుపాడు, శ్రీవల్లి పాల్గొన్నారు.

మత్స్య కారులు వైసిపి వైపే మొగ్గు

ఆప్కాఫ్ రాష్ట్ర చైర్మెన్ కొండూరు అనిల్ బాబు

విశాలాంధ్ర- కోవూరు: వైసిపి ప్రభుత్వం లో తీర ప్రాంతం మత్స్య కారులకు సంక్షేమ ఫలాలు అర్హులు అయిన వారికి అందిందని ఎక్కువ శాతం మంది జగన్ సర్కారికే మొగ్గు చూపుతున్నారని రాష్ట్ర ఆప్కాఫ్ చైర్మెన్ కొండూరు అనిల్ బాబు అన్నారు. ఇటీవలవిజయవాడ లో మత్స్య శాఖ రివ్యూ మీటింగ్ జరిగింది. ఈ సమావేశం లో ముఖ్య మంత్రి జగన్ మోహనరెడ్డితో మర్యాద పూర్వకంగాఅనిల్ కలిసినప్పుడు ఈ నేపథ్యంలో ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ ఫలాలులో భాగంగా ప్రస్థానం వచ్చింది ఇందులో భాగంగా మత్స్య కారులూకు వేట నిషేధం సమయములో 10వేల రూపాయలు పెంపు, ఎన్నో విధాలుగా మత్స్య శాఖ మేలు చేసిందని, జగన్ సర్కార్ కు మద్దతు ఇస్తామని చెప్పిన అంశాన్ని అనిల్ సీఎం కు చెప్పామని ఈసారి మీ వెంటే మత్స్య కారులు ఉంటారని చెప్పారు శాఖ పరంగా కూడా సీఎం సమీక్ష లు జరిగింది.

లోకేష్ పాద్రయాత్రకు మైనారిటీల మద్దతు

టీడీపీ మైనారిటీ నేతల వెల్లడి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: టీడీపీ రాష్ట్ర మైనారిటీ జనరల్ సెక్రెటరి జాఫర్ షరీఫ్ మాట్లా దుతూ నాలుగేళ్లలో ప్రజలు పడిన కష్టాలను తెలుసుకునేందుకు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ యువగళం పేరుతో ప్రజలకు చేరువవుతూ పాదయాద్ర చేస్తున్నారని టీడీపీ రాష్ట్ర మైనారిటీ జనరల్ సెక్రెటరి జాఫర్ షరీఫ్ పేర్కొన్నారు. యువగళం పాదయాత్రకు స్వాగతం పలికేందుకు ప్రజలు సిద్దంగా ఉన్నారని తెలిపారు. నెల్లూరు టీడీపీ పార్ల మెంట్ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, నగర ఇంచార్జి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి అదేశాల మేరకు జిల్లా నుంచి లోకేష్ పాదయాత్రకు సంఘీభావం తెలిపేందుకు మైనారిటీ నేతలు భారీగా తరలి కుప్పంకు వెళ్తు న్నారని తెలిపారు. మైనారిటీల నుంచి లోకేష్ పూర్తిగా లభి స్తుందన్నారు. తాము కూడా నెల్లూరు నుంచి 200 మంది మైనారిటీ నేతలు వెళ్లి శనివారం లోకేష్ పాదయాద్రలో పాల్గొంటామని చెప్పారు. టీడీపీ మైనారిటీ జిల్లా అధ్యక్షులు మొహిద్దిన్ ఏపీ రాజకీయాల్లో యువగళం పేరుతో నారా లోకేష్ చేస్తున్న పాదయాత్ర తో నూతన అధ్యాయం చేటుచేసుకుంటుందని టీడీపీ మైనారిటీ జిల్లా అధ్యక్షులు మొహిద్దిన్ అన్నారు. దేవుని ఆశీసులతో లక్షలాది మంది ప్రజల సహకారంలో కుప్పం నుంచి నారాలోకేష్ మొదటి అడుగు పడింద న్నారు. రాష్ట్రం లోని మైనారిటీలు లోకేష్ పాదయాత్రలో పాల్గొంటారని తెలిపారు. నెల్లూరు టీడీపీ పార్లమెంట్ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, నగర ఇంచార్జి కోటంరెడ్డి శ్రీనివాసులు రెడి అదేశాల మేరకు జిల్లా నుంచి లోకేష్ పాదయాత్రకు సంఘీభావం తెలిపేందుకు మైనారిటీ నేతలు బారీగా తరలి కుప్పంకు వెళ్తున్నారని తెలిపారు. టీడీపీ నేత ఆరీష్ మాట్లా దుతూ టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ పాదయాత్రకు మైనారిటీ నుంచి పూర్తి మద్దతు ఉంటుందని టీడీపీ నేత ఆరీష్ అన్నారు. గత ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చలేక పోయిం దన్నారు. లోకేష్ పాదయాత్ర పూర్తి చేసుకుని చంద్రబాబును ముఖ్యమంత్రి చేసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఇక్బాల్, అస్లాం, జాఫర్, సుభాహన్, ఉస్మాన్, తా జు, రఫీ,షాజహాన్, సుభాన్ ,నౌషాద్, తాజు, జాఫర్ అమీన్, రబ్బు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-రాపూరు: నారా లోకేష్ బాబు యువ గళం పాదయాత్ర ప్రారంభం సం దర్భంగా వెంకటగిరి నియోజక వర్గ టిడిపి శాసన సభ్యులు, ఇంచార్జీ కురుగొండ్ల అదేశాలతో వెంకటగిరి నియోజక వర్గ నాయకులతో పాదయాత్ర నిర్వహించారు. రాపూరు మండల టిడిపి అధ్యక్షుడు దందొలు వేంకటేశ్వర రెడ్డి ఆధ్వర్యాన మండల నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి లో కేష్ బాబు పాదయాత్ర విజయ వంతం కావాలని కోరు కున్నారు. ఈ కార్యక్రమంలో రా ష్ట్ర కార్యదర్శి, గంగోటి నాగేశ్వ రావు, రాపూరు మండల అధ్య క్షులు దందోలు. వెంకటేశ్వ ర్లు రెడ్డి, తిరుపతి పార్లమెంట్ అధి కార ప్రతినిధి నువ్వులు. శివరా మకృష్ణ , రాపూరు మండల మహిళా అధ్యక్షరాలు చిల్లుపూరి. రమణ మ్మ, మాజీ ఎంపిపి పాంద్రా. చంద్రశేఖర్,తానంచెర్ల గ్రా మ పార్టీ అధ్యక్షులు సర్వేపల్లి కోటయ్య, రాష్ట్ర అధికార ప్రతి నిధి కదిరి.సిదార్థ, మండల తెలుగు యువత అధ్యక్షులు లక్కు కు ల విజయ భాస్కర్ ,ఐటిడిపి మండల కోర్డినేటర్ తమ్మిశెట్టి. సాయి,కంబాలపల్లి పంచా యతీ ఐటిడిపి కోర్డినేటర్ బక్క శంకర్ గారు, గోనుపల్లి ఐటిడిపి కోర్డినేటర్ వడ్లపల్లి.సింహాద్రి, ఆకిలవలస ఐటిడిపి కోర్డినేటర్ చిద దాల రంగారావు. చెర్లోపలి ఐటిడిపి కోర్డినేటర్ నల్లవడ్ల రా మ నారాయణ రెడ్డి పాల్గొన్నారు.

నేటి ఎస్టీయూ కేడర్‌కు రాఘవాచారి మార్గదర్శకులు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: 1960 నుండి 1978 వరకు వరుసగా మూడు పర్యాయములు ఎస్టీయూ సంఘ పక్షాన మొట్ట మొదటి శాసనమండలి సభ్యులు గా పనిచేసి, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి నిర్విరామంగా ఉద్యమించిన నిరాడంబర ఉద్యమ నేత వి.పిరాఘవాచారి నేటి ఎస్టీయూ క్యాడర్ కు, నాయకత్వానికి మార్గదర్శకులు అని ఎస్టీయూ నెల్లూరు జిల్లా ప్రధాన కార్యదర్శి అప్పన ఏడుకొండలు కొని యా డారు. నేడు విపి రాఘవాచారి23వ వర్ధంతి సందర్భంగా సీతారా మపురం ఎస్టీయూ ప్రాంతీయ కార్యాలయంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అప్పన ఏడుకొండలు ఎస్టీయూ కార్యకర్తలతో కలిసి రాఘవచారి చిత్రపటానికి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి అప్పన ఏడుకొండలు మాట్లాడుతూ ఎస్టీయూ సంఘం వ్యవస్థాపకులుగా, అధ్యక్షులుగా, మొట్టమొదటి శాసనమండలి సభ్యులుగా వరుసగా మూడుసార్లు పనిచేసిన నిరాడంబర జీవనం గడిపిన వి పి రాఘవాచారి గారు ఉపాధ్యాయ సంఘానికి రెండు సమాన ప్రాధాన్యత గల లక్ష్యాలు ఉండాలని, అవి ఒకటి ఉపాధ్యాయుల సాంఘిక ఆర్థిక సంక్షేమం, రెండవది విద్యాభివృద్ధికి కృషి అని దిశా నిర్దేశం చేసి నేటి ఉపాధ్యాయ సంఘాలకు మార్గదర్శకులు అయ్యారని ఆయన అన్నారు.అంతేకాకుండా ఆనాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో తెలంగాణకు అన్యాయం జరగకుండా త్రిభాషా సూత్రం అమలు కోసం, సమగ్ర విద్యా విధాన ఆవశ్యకత గురించి శాసనమండలిలో అనేక తీర్మానాలు ప్రవేశపెట్టిన ఘనత రాఘవాచారిది అని అన్నారు.18 సంవత్సరాలు శాసనమండలి సభ్యులుగా పనిచేసినప్పటికీ నిరాడంబర జీవితం గడిపారని, కాలినడకన బస్సులోను ప్రయాణించి సామాన్యుడి వలే ఉండే అసమాన్యుడు వీపీ రాఘవాచారి అని, నేటి ఉపాధ్యాయ సంఘాలకే కాక, నేటి రాజకీయ ప్రజా ప్రతి నిధులకు కూడా ఆదర్శప్రాయులు అని విపి రాఘవాచారి సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఎస్టీయూ సీతారాంపురం మండల నాయకులు నాగయ్య, సుభాని, విజయ్, వివినారాయణ, మస్తానయ్య పాల్గొన్నారు.

ప్రారంభమైన జీ తెలుగు సరిగమప ఛాంపియన్ షిప్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: 2023-2022లో సరిగమపది సింగింగ్ సూపర్ స్టార్ సూపర్ సక్సెస్‌తో మరింత ఉత్సాహంగా సరికొత్త సీజన్ సరిగమప ఛాంపియన్‌షిప్‌తో తెలుగు ప్రేక్షకుల ముందుకు వచ్చేసింది మీ జీ తెలుగు. ఈసారి స్పెషల్ ఏంటం టే.. కొత్త కంటెస్టెంట్స్ మధ్య కాకుండా ఇదివరకు సీజన్లలో గెలిచిన ఛాంపియన్స్ మధ్య ఈ ఛాంపియన్షిప్ టైటిల్‌కోసం పోటీ జరగబోతోంది. తెలుగు రాష్ట్రాల్లోని అత్యంత ప్రతిభావంతులైన గాయకులకు ప్రత్యేక వేదికను అందించాలనే లక్ష్యంతో ప్రారంభిస్తున్న సరిగ మ ప ఛాంపియన్‌షిప్‌లో గత సీజన్‌లలోని విజేతలు, బెస్ట్ పెర్ఫార్మర్స్ ఆరుగురు చొప్పున నాలుగు జట్లుగా తలపడనున్నారు.ఛాంపియన్‌లతో సరిగమప ఛాంపియన్‌షిప్ తో ఈ ఉత్తేజకరమైన సంగీత ప్రయాణంలో భాగం కావడానికి సిద్ధంగా ఉండండి, జనవరి 29 నుండి ప్రతి ఆదివారం రాత్రి 9 గంటలకు కేవలం జీ తెలుగులో మాత్రమే! టాలెంటును ప్రోత్సహించడంలో ఎప్పుడూ ముందుంటుంది. జీతెలుగు. డ్యాన్సింగ్, సింగింగ్‌షోతతో మట్టిలో మాణిక్యాలను గుర్తించిన ఘనత జీ తెలుగుకే దక్కుతుంది. తెలుగులో సూపర్‌సక్సెస్‌లా కొనసాగుతున్న సింగింగ్షో 'సరిగమప' ఈ షో అన్ని సీజన్లలో తమ స్వరంతో ప్రేక్షకులను అలరించి బాగా పాపులర్ అయిన గాయకుల మధ్యే పోటీపెట్టి ఛాంపియన్ల ఛాంపియన్ ఎవరో గుర్తించే కాన్సెప్ట్‌ప్రారంభమైంది. ఈ సీజన్లో ప్రతి జట్టుకు ఒక మెంటర్ ఈ కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించడంపై జీ తెలుగు ఛానెల్ చీఫ్ కంటెంట్ ఆఫీసర్ ఆఫ్ తెలుగు క్లస్టర్ అనురాధ గూడూరు మాట్లాడుతూ, "గత దశాబ్దన్నర కాలంలో

స రి గ మ ప విజయవంతంగా లక్షలాది మందికి స్ఫూర్తినిచ్చే అద్భుతమైన అవకాశాన్ని సృష్టించింది. 2022లో స రిగ మ ప ది సింగింగ్ సూపర్‌స్టార్ సూపర్ సక్సెస్‌తో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వ్యాప్తంగా అశేష అభిమానులను ఆకట్టుకుంది. అందుకే తెలుగు ప్రేక్షకులను అలరించేందుకు తెలుగు రాష్ట్రాల్లోని ప్రతిభావంతులైన వ్యక్తులకు వారి ప్రతిభను మరో సారి ప్రదర్శించడానికి ఒక వేదికను అందించడానికి సరిగమప ఛాంపియన్ షిప్ ప్రత్యేకమైన ఎడిషన్‌తో వచ్చాం. సరికొత్త సీజన్ ఇదివరకు సీజన్లలోని ఛాంపియన్‌ల మధ్య పోటీతో మంచి వినోదాన్ని అందిస్తుందని నమ్ముతున్నా. భారీ అంచ నాలతో, సరిగమప ఛాంపియన్‌షిప్‌ను పరిపూర్ణంగా ప్రారంభిం చా లనుకుంటున్నాము. అందుకే, సంగీత సాయంత్రంతో పాటు ప్రత్యేకమైన విలేకరుల సమావేశాన్ని నిర్వహించాలని నిర్ణయిం చు కున్నాము. తెలుగు ప్రేక్షకుల అభిమానం మాపై ఎల్లప్పుడూ ఇలానే ఉంటుందని ఆశిస్తున్నాం."

వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

విశాలాంధ్ర - నెల్లూరు: పేరుకు పెద్దలైనా వారి కోరికలు మాత్రం చాలా చిన్నవిగా ఉంటాయని కేంద్ర ప్రభుత్వ సంగీత నాటక అకాడమీ సభ్యురాలు, సంగీత నాట్య గురువు లయన్ డాక్టర్ ఎస్.పి.భారతి పేర్కొన్నారు. పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శు క్రవారం నెల్లూరు బాలాజీ నగర్ లోని గీతామయి వృద్ధుల ఆశ్రమం లో వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ వృద్ధ వయస్సులో తమ పిల్లలు తమ దగ్గరే ఉండాలని ఆశ పడతారు. పిల్లల పలకరింపు కోసం వృద్ధ తల్లి తండ్రులు పరితపించిపోతోంటారని తెలిపారు. శ్రీరామరాజు చారిటబుల్ ట్రస్టు చైర్మన్ పేర్నపాటి శ్రీరామ రాజు మాట్లాడుతూ తల్లి తండ్రులకు నిజమైన ఆస్తి వాళ్ళ పిల్లలేఅని, అటువంటి పిల్లలే పెరిగి పెద్దవారై అదే తల్లి తండ్రులను వృద్ధాశ్రమాల్లో వదిలేయడం ఎంతో బాధాకర మన్నారు. ప్రతి ఒక్కరూ ఆలోచన చేసి వృద్ధ

తల్లి దండ్రులను ప్రేమగా చూసుకోవాలని కోరారు. అనంతరం వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రంలో అసోసియేషన్ అధ్యక్షులు కె. మురళీమోహన్ రాజు, తమ్మినేని పాండు, సుదర్శన్ రావు, నంద కృష్ణా చారి, శ్రీనివాసులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర- మర్రిపాడు: నారా లోకేష్ చేపట్టిన యువ గళం పాదయాత్రకు సంఘీ భావం తెలుపుతూ మర్రి పాడు టీడీపీ యువకులు ముప్పాళ్ళ వెంకట్ చౌదరి గంగినేని ప్రసాద్ చౌదరి ఆధ్వర్యంలో శుక్రవారం రామాలయంలో పూజలు నిర్వహించారు. అనంతరం బైక్ పై ర్యాలీగా బస్టాండ్ సెంటర్లోని ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానం వద్దకు చేరుకొని ఆలయంలో 101కొబ్బరి కాయలు కొట్టి పాదయాత్ర విజయవంతం కావాలని దేవుని ప్రార్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగన్ పాలనతో రాష్ట్రం అన్ని విధాల నష్టపోయిందన్నారు.రాష్ట్రం లో అభివృద్ధి జరగాలన్నా యువత కు ఉద్యోగాలు అవకాశాలు రావాలన్న చంద్రబాబు, లోకేష్ తోనే సాధ్యమన్నారు. అనంతరం కేక్ కట్ చేసి అందరికి పంచిపెట్టారు.ఈ కార్యక్రమంలో ఆత్మకూరుటీడీపీ మహిళా సంఘం నాయకురాలు కొర్రపాటి మంజుల, టిడిపి సీనియర్ నాయకులు ఆరికట్ల పుల్లయ్య నాయుడు మద్దిపాటి శ్రీనివాసులు నాయుడు, రవి,ప్రసాద్ పాల్గొన్నారు.

లోకేష్ పాదయాత్ర విజయవంతం కావాలని దర్గాలో ప్రార్థనలు

విశాలాంధ్ర-అనుమసముద్రంపేట: నారా లోకేష్ తలపెట్టనున్న యువ గళం పాదయాత్ర విజయవంతం కావాలని కోరుతూ ఆ పార్టీ నాయకులు ఏఎస్ పేటలోని హజరత్ వారి దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. టిడిపి ఎయస్ పేట మండల టిడిపి నాయకులు , మండల తెలుగు యువత నాయకులు ఆధ్వర్యంలో యువ నాయకుడు నారా లోకేష్ యువగళం 400 రోజులు 4000 కిలోమీటర్లు పాదయాత్ర ప్రారంభ సందర్భంగా ఎటువంటి దుష్టశక్తుల ప్రభావం పడకుండా ఉండాలని కోరుతూ ప్రార్థనలు చేశారు. ఏఎస్పేటలోని ప్రముఖ పుణ్యక్షేత్రం హజరత్ సయ్యద్ ఖాజా రహమతుల్లా నాయబ్ రసూల్ వారి దర్గాలో పూజలు నిర్వహించి ,టెంకాయలు కొట్టారు. పూలషేరాలతో నాయబ్ రసూల్‌కి అలంకరించి ఎలాంటి విఘ్నాలు కలగకుండా చూడాలని కోరారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఈ రాష్ట్రం అన్ని విధాల జగన్ ప్రభుత్వం వల్ల నష్టపోయిందని నవ్యాంధ్రప్రదేశ్ భవిష్యత్తుకు బాటలు వేసే యువ నాయకుడు రాజకీయాల్లో నిబద్ధత ,ప్రజాసేవలో ఆత్మీయత కలిగిన యువ నాయకుడు లోకేష్ తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమన్నారు. పాదయాత్రలో ఎటువంటి అవాంతర సంఘటనలు తలెత్తకుండా పాదయాత్ర విజయవంతంగా పూర్తి అవ్వాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి అల్లం పాటీ వెంకట కృష్ణారెడ్డి,ఏ యస్ పేట మాజీ సర్పంచ్ డాక్టర్ ఖాజమీయ్యా,మాజీ తెలుగు యువత మండల అధ్యక్షులు కంచర్ల శ్రీధర్ నాయుడు, వాకిచర్ల వీర ప్రతాప్, పొనుగోడు సర్పంచ్ గంగవరపు పద్మయ్య నాయుడు,బిసి సాధికారిక తొగట కన్వీనర్ నారే వెంకట్రావు, షేక్ యస్దాని మదీనా గెస్ట్ హౌస్ క్రైపు వెంకట రమణారెడ్డి, షేక్ నజీర్ అహ్మద్, సయ్యద్ షఫీ ,పెడమల్లి రవి కుమార్ గౌడ్, మొగల్ షానవాజ్,నారే శ్రీహరి, మాజీ రికార్డు డైరెక్టర్ పఠాన్ బషీర్,కొణిజేటి శ్రీనివాసులు, మొగల్ గౌస్ బాషా, మొగల్ నిసార్, పాముూరు శేఖరయ్య, పఠాన్ ఇంతియాజ్, తెలుగు యువత మండల నాయకులు షేక్ సద్దాం హుస్సేన్,సయ్యద్ అస్మత్, మగ్దూమ్, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

లోకేష్ పాదయాత్ర విజయవంతం కావాలి

- ఇంటూరి నాగేశ్వరరావు

విశాలాంధ్ర- నెల్లూరు: టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ శు క్రవారం నుంచి యువగళం పేరుతో చేపడుతున్న పాదయాత్ర విజయవంతం కావాలని కందుకూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి ఇంటూరి నాగేశ్వరరావు ఆకాంక్షించారు. పాదయాత్ర విజయవంతం కోసం నారా లోకేష్ తో పాటు ఎమ్మెల్యేలు, ఇన్‌చార్జులు, సీనియర్ నాయకులు గురువారం తెల్లవారు జామున తిరుమలలో శ్రీవారిని దర్శించు కున్నారు. కందుకూరు నియోజకవర్గ నుంచి ఇంటూరి నాగేశ్వరరావు తోపాటు, తూర్పు రాయలసీమ పట్టభద్రులు ఎమ్మెల్సీ అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్ కూడా శ్రీవారిని దర్శించుకున్నారు. అనంతరం నేతలు లోకేష్ ని కలిశారు. ఎలాంటి అడ్డంకులు ఎదురు కాకుండా, పాద యాత్ర దిగ్విజయంగా కొనసాగాలని ఆకాంక్షించారు. నారా లోకేష్ పాద యాత్ర పై ఇప్పటికే దేశవ్యాప్తంగా చర్చ జరుగుతోందని, ప్రజలంతా ఆయన కలుసుకొని సమస్యలు చెప్పుకోవడానికి ఎదురుచూస్తున్నారని ఇంటూరి నాగేశ్వరరావు తెలిపారు. జగన్మోహన్ రెడ్డి చేతగాని పరిపాలన కారణంగా అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, తీవ్ర అసంతృప్తితో ఉన్న వారంతా తిరిగి చంద్రబాబు నాయుడు పాలనను కోరుకుంటున్నారని అన్నారు. రాబోయే ఎన్నికల్లో వైసీపీకి డిపాజిట్లు కూడా దక్కే అవకాశాలు కనిపించడం లేదని, ప్రజలంతా తెలుగుదేశం పార్టీకి పట్టం కట్టేందుకు సిద్ధమయ్యారని తెలిపారు. లోకేష్ పాదయాత్ర అనగానే వైసిపి బ్యాచ్ వణికి

పోతున్నారని, పాదయాత్రను ఎలాగైనా అడ్డుకునేందుకు కుట్టలు పన్ను తున్నారని తెలిపారు. అయినా సరే లోకేష్ పాదయాత్ర జరిగి తీరుతుందని, ప్రజలే అండగా ఉండి యాత్ర సక్రమంగా జరిగేలా చూసుకుంటారని అన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు లోకేష్ ను కంటికి రెప్పలా కాపాడు కుంటామని నాగేశ్వరరావు స్పష్టం చేశారు. కందుకూరు నియోజకవర్గం నుంచి అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు లోకేష్ తో కలిసి అడుగులు వేయడానికి సిద్ధంగా ఉన్నారని చెప్పారు. ఆ సమయంలో అక్కడే పుట్టినరోజు జరుపుకున్న బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు, పర్చూరు శాసనసభ్యులు ఏలూరి సాంబశివ రావుకు ఇంటూరి నాగేశ్వరరావు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడుని కలిసిన మండల నాయకులు

విశాలాంధ్ర-మర్రిపాడు: యువగళం పేరుతో ప్రారం భమైన టిడిపి జాతీయ కార్య దర్శి నారా లోకేష్ పాద యాత్ర శుక్రవారం కుప్పం నుంచి మొదలైంది. దాంట్లో భాగంగా మర్రిపాడు మండల టిడిపి అధ్యక్షులు ఆరికట్ల జనార్దన్ నాయుడు తో మండలం నుండి నాయ కులు తరలివెళ్లి సంగీభావం తెలిపారు. టిడిపి రాష్ట్ర అధ్యక్షులు అచ్చం నాయుడుతో ఆయన కరచాలనం చేశారు. ఆయన వెంట ఎలగాల వెంకటేశ్వర్లు, చంద్రబాబు తదితరులు ఈ పాదయాత్రలో పాల్గొన్నారు.

పెంచలకోన దేవస్థానం శాశ్వత అన్నదానానికి రూ.లక్ష విరాళం

విశాలాంధ్ర- రాపూరు: రాపూరు మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలో స్వయం భువ్రశీ పెనుశిల లక్ష్మినరసింహ స్వామి దేవస్థానంలోని శాశ్వత అన్నదానంకు నెల్లూరు జిల్లా చేజర్ల వాస్తవ్యులు ఉడుత చిన్నయ్య, సుబ్బమ్మ ఒక లక్ష నూట పదహారు రూపాయలు ఆలయ ప్రాంగణంలో ఆలయ సహాయ కమిషనర్, కార్యనిర్వహణ అధికారి జనార్ధనరెడ్డికి ఆలయ అర్చకుల ద్వారా అందించారు.

పలువురుకి ప్రశంసా పత్రాలు

విశాలాంధ్ర - ఉలవపాడు : మండల పరిధిలో పలుశాఖల లో విశిష్ట సేవలు అందించిన వారికి నెల్లూరు కలెక్టర్ చక్రధర్ బాబు గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ప్రశంసా పాత్ర లు అందించారు. వారిలో జల జీవన్ మిషన్ లో ఉత్తమ సేవలు అందించిన షేక్ నాయబ్ రసూల్ ఉన్నారు. ఈయనకు గతంలో కూడా ప్రకాశం జిల్లాలో కూడా ఈయన సేవలకు ప్రోత్సాహం లభించగా ఈయనతో పాటు ఉలవపాడు ప్రధాన సర్వేయర్, సచివాలయ సర్వే యర్‌లు అందుకున్నారు. వారికి పలువురు అభినందనలు తెలిపారు.

అవార్డు గ్రహీతకు పూర్వపు విద్యార్థుల అభినందనలు

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు మండల గోనుపల్లి గ్రామ స్థానికుడు దేవాదాయ శాఖలో 40 సంవత్సరాలుగా అంచెలం చెలుగా రాష్ట్రంలోని ప్రముఖ ఆలయాలలో ఈఓగా విశిష్ట సేవలు అందిం చినందుకు గుర్తింపుగా 74వ గణతంత్ర దినోత్సవం నాడు నెల్లూరు జిల్లా కలెక్టర్ కె.వి.ఎస్.చక్రధర్ బాబు చేతులు మీదుగా ఉత్తమ సేవ పురస్కారం అందుకున్న జొన్నవాడ మల్లికార్జున స్వామి కామాక్షి తాయి దేవస్థానం సహాయ కమిషనరు, కార్యని ర్వహణాధికారి డబ్బుగుంట వెంకటేశ్వర్లుకి శుభాకాంక్షలు తెలుపుతూ ఆయన మరెన్నో అవార్డులు అందు కోవాలని, మల్లికార్జున స్వామి కామాక్షితాయి అమ్మ వారి ఆశీస్సులు, పెనుశిల లక్ష్మి నరసింహ స్వామి ఆశీస్సులు మీ కుటుంబానికి ఎల్లప్పుడూ స్వామి వారి ఆశీ స్సులు ఉండాలని కోరుకుంటూ మీ చిన్న నాటి స్నేహితులు డాక్టర్ కె.చంద్రశేఖర్,గెద్దం రవీంద్రారెడ్డి దేవస్థాన ఈఓ, ఆర్ మణి సీనియర్ ఇంజనేయర్, సుభాస్ సీనియర్ ఇంజనేయర్, కందే శీను వాసులు డిఎస్పీ, అంజనేయి లు, నిసార్, పోలీస్ శీను వాసు లు, జలీల్, శ్రీధర్ సమయం, టీచర్ బాబు, ఫణి ధర్ జె.ఈ, బి.శివ తోటి విద్యార్థినివిద్యార్థిని లు శుభాకాంక్షలు తెలిపారు.

ఘనంగా రిపబ్లిక్ వేడుకలు

విశాలాంధ్ర-రాపూరు: రాష్ట్రంలో రిపబ్లిక్ వేడుకలను త్రివర్ణ జెండా ఎగురవేసి ఘనంగా జరుపు కున్నారు. అందులో భాగంగా రాపూరు మండలం లోనిపెనుభర్తి గ్రామంలో రిపబ్లిక్ డే సందర్భంగా రాపూరు మండల టిడిపి ఉపాధ్యక్షులు ఎస్‌డి ఖాజా మొహిద్దీన్ ఆధ్వర్యంలో సర్పంచ్ పైడి అచ్చమ్మ సారధ్యంలో హైస్కూల్ లో త్రివర్ణ జెండా ఎగుర వేసి, ఉపాధ్యాయులతో, విద్యార్థులతో జెండా వందనం చేశారు. తదనంతరం. ఖాజా మోహద్దీన్ టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు పాద యాత్ర యువగళం విజయవంతం కావాలని పాద యాత్ర కు పెనుశిల లక్ష్మినర సింహస్వామి కటాక్షాలు ఎల్ల వేళలా వుండాలని 101 కొబ్బరి కాయలు కొట్టారు. రాపూరు మండల టిడిపి ఉపాధ్యక్షుడు ఎస్‌డి ఖాజా మొహిద్దీన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెనుభ ర్తి గ్రామ సర్పంచ్ పైడి అచ్చమ్మ గ్రామ అధ్యక్షులు పెంచలస్వామి ఐటిడిపి రత్నం యాదవ్, నారాయణ ప్రసాద్, మల్లిఖార్జున పాల్గొన్నారు.

లోకేష్ పాదయాత్ర దిగ్విజయంగా సాగాలని పూజలు

విశాలాంధ్ర-రాపూరు:రాపూరు లోని శ్రీమహావి ష్ణువు శ్రీ అయ్య ప్ప దేవాలయాల్లో మండల టిడిపి అధ్యక్షులు దందోలు వేంకటే శ్వ రెడ్డి ఆధ్వర్యంలో తిరుపతి పార్లమెంట్ అధికార ప్రతిని ధి నువ్వుల శివరామకృష్ణ, మండల మహిళా అధ్యక్షురాలు చిల్లువురి రవణమ్మ, మండల ప్రధాన కార్యదర్శి తూమాటి పెంచలయ్య, నాయకులు కార్య కర్తలతో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి యువనేత నారా లోకేష్ బాబు యువగలం పేరుతో కుప్పం నుంచి ఇచ్చా పురం వరకు 400 రోజులు 4000 కిలో మీటర్లు చేపడుతున్న పాదయాత్రకి సంఘీ భావంగా రాపూరు మహావిష్ణువు, అయ్యప్ప స్వామి గుడిలో పూజలు నిర్వహించి ఆంజ నేయ స్వామి ముందు 108 కొబ్బరికాయలు కొట్టి లోకేష్ బాబు పాదయాత్రకి ఎలాంటి అటంకాలు లేకుండా దిగ్విజయంగా జరగాలని, ఆరోగ్యపరంగా కూడా ఎలాంటి సమ స్యలు రాకూడదని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పాంద్ర చంద్రశేఖర్, రైతు నియోజకవర్గ తెలుగు రైతు కార్యదర్శి బొమ్మిరె డ్డి రవీందర్ రెడ్డి, ఏఎంసి మాజీ చైర్మన్ కండే రమ ణయ్య, మండల తెలుగు యువత అధ్యక్షులు లక్కాకుల విజయ్ భాస్కర్, టౌన్ బూత్ కన్వీనర్ ఏదోటి కోటేశ్వరరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి సంకల పాపయ్య, ఐటిడి పి మండల కోఆర్డినేటర్ తమ్మిశెట్టిసాయి, మండల ఎస్సీసెల్ ప్రధాన కార్య దర్శిరాజా, తానంచర్ల గ్రామ పార్టీ అధ్యక్షులు సర్వే పల్లికోటయ్య ఐడిటిబి కోఆర్డినేటర్ పచ్చిగళ్ళ ప్రేమ్, కంభలపల్లి పంచాయతీ ఐటీడీపీ కోఆర్డినేటర్ బక్క శంకర్ పెంచల నరసయ్య, రమేష్, అంకయ్య, ఎస్ రమణయ్య, బోజనపల్లి పల్లి పంచాయతీ నాయకులు యుగంధర్, ఆదురు దేవకుమార్, కె. గోపి పాల్గొన్నారు.

బహుజన రాజ్యాధికార చైతన్యయాత్ర జయప్రదం చేయండి

విశాలాంధ్ర- నెల్లూరు: బహుజన రాజ్యాధికార చైతన్య యాత్రను విజయవంతం చేయాలని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జానకి ప్రసాద్ పిలుపునిచ్చారు. కోవూరులో శు క్రవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈనెల 26వ తేదీ నుంచి బహుజన రాజ్యాధికార చైతన్య యాత్ర రాష్ట్రఅధ్యక్షులు పరంజ్యోతి ఆధ్వర్యంలో అల్లూరు సీతారామరాజు (మన్యం జిల్లా) నుంచి ప్రారంభమైందన్నారు. ఫిబ్రవరి 11 నెల్లూరు జిల్లాలో పర్యటిస్తుందన్నారు. వచ్చేనెల 20 వరకు యాత్ర కొనసాగుతుందని బహుజనులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలోబీఎస్పీ జిల్లా అధ్యక్షురాలు కె.పుష్పంజలి, జిల్లా సెక్రెటరీ కడింపాటి అశోక్, నియోజకవర్గ ఇన్చార్జ్ కడింపాటి అనిల్, అధ్యక్షులు, గాలి రాజా, ఉపాధ్యక్ష లు, ముదివర్తి కృష్ణ మూర్తి, జయరాం, ఎంబేటీ శ్రీనివాసులు పాల్గొన్నారు.

శానిటరీ ఇన్‌స్పెక్టర్ షరీఫ్ కు ప్రశంసా పత్రం

విశాలాంధ్ర- నెల్లూరు కార్పొరేషన్: నెల్లూరు కార్పొరేషన్ లో శానిటరీ ఇన్స్పెక్టర్ గా పనిచేస్తున్న షరీఫ్ ఉన్నతాధికారుల నుంచి ప్రశంసలు అందుకున్నారు. రిపబ్లిక్ డే సందర్భంగా ఆయనకు ప్రశంసా పత్రం లభించింది. మేయర్ స్రవంతి జయవర్ధన్, కమిషనర్ హరిత నుంచి ఆయన ప్రశంసా పత్రం అందుకున్నారు. ఆయనను పలువురు సహోద్యోగులు అభినందించారు. కరోనా కష్టకాలంలో అందించిన సేవలకు గాను గతంలో షరీఫ్ కలెక్టర్ నుంచి ప్రశంసా పత్రం అందుకున్నారు.

నూతన జిల్లా పరిషత్ కార్యాలయ భవనానికి నల్లపరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి నామకరణం

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: జిల్లాలో విశిష్ట సేవలందించిన వెంకటగిరి మాజీ శాసన సభ్యులు, జడ్పీ మాజీ చైర్మన్ నల్లపరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి పేరును నూతన జిల్లా పరిషత్ కార్యాలయ భవనానికి పెట్టేందుకు సభ్యులందరూ ఏకగ్రీవంగా తీర్మానాన్ని ఆమో దించగా, ప్రభుత్వ అనుమతి కోసం తీర్మానాన్ని పంపుతున్నట్లు రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి వెల్లడించారు. శుక్రవారం ఉదయం నెల్లూరు జడ్పీ సమావేశ మందిరంలో చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ అధ్యక్షతన జిల్లా ప్రజా పరిషత్ పాలకమండలి సమావేశం ప్రారంభం కాగా జడ్పీ సీఈవో చిరంజీవి సభను కొనసాగించారు. ఈ సమావేశంలో ప్రజాప్రతినిధులు, జెడ్పిటిసి, ఎంపీపీ అడిగిన పలు సమస్యలపై జెడ్పీ చైర్పర్సన్ అరుణమ్మరాష్ట్ర వ్యవసాయ మంత్రి కాకాణి గోవర్ధన రెడ్డి, జాయింట్ కలెక్టర్ రోణంకి కూర్మనాథ్ ఆయా శాఖల అధికారుల సమక్షంలో చర్చిం చారు. ముందుగా ఇటీవల మరణించిన వెంకటగిరి జడ్పిటిసి సభ్యులు కోలా వెంకటేశ్వర్లు ఆత్మకు శాంతి చేకూరాలని సభ్యులు నివాళులర్పించారు.అనంతరం జడ్పీ చైర్ పర్సన్ఆనంఅరుణమ్మ సభనుద్దేశించి మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేసి, జిల్లాను ప్రగతి పథంలో నడిపించాలని పిలుపునిచ్చారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు సులభంగా పాఠాలు అర్థమయ్యేలా ముద్రించిన విజయ దీపికలను అందజేయనున్నట్లు చెప్పారు. మహిళా సాధికారత కోసం కృషి చేస్తూ ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా మహిళలకు సమాన అవకాశాలు కల్పిస్తున్న ముఖ్యమంత్రికి ఈ సందర్భంగా ఆమె ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.అనంతరంశాఖలవారీగా సమీక్షించారు ముందుగా వైద్యారోగ్యశాఖ, విద్యా శాఖ, ఇరిగేషన్, పంచాయతీ రాజ్, డ్వామా, వ్యవసాయ శాఖలద్వారాచేపడుతున్న కార్యక్ర మాలను ఆయా శాఖల అధికారులు సభకు వివరించారు.సభలో ప్రధానంగా ఆరోగ్యశ్రీ సేవలు, నాడునేడు, పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి పనులకు సంబంధించి పెండింగ్ బిల్లులు తదితర అంశాలపై చర్చించారు.అనంతరం విజయ దీపిక పుస్తకాలను ప్రజా ప్రతినిధులు, అధికారుల సమక్షంలో మంత్రి, జడ్పీ చైర్ పర్సన్ ఆవిష్కరించారు ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ జడ్పిటిసి సూచించిన ప్రతి సమస్యను పరిష్కరించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని,అధికారులకు కూడా స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామని చెప్పారు. సభలో ప్రధానంగా ప్రైవేట్ వైద్యశాలల్లో ఆరోగ్యశ్రీ సక్రమంగా అమలు కావడం లేదని సభ్యులు తెలిపారని, ఈ విషయమై పరిశీలించి మరింత సమర్థవంతంగా ఆరోగ్యశ్రీ సేవలు ప్రజలకు అందేలా చర్యలు చేపడతామన్నారు. అలాగే అనేక అభివృద్ధి పనులకు సంబంధించి బిల్లులు మంజూరు చేయాలని సభ్యులు సభ దృష్టికి తీసుకొచ్చారని, కేంద్ర ప్రభుత్వం నుంచి రూ 1300 కోట్లు మనకు రావాల్సి ఉందని, మార్చి లోగా ఈ నిధులు విడుదలయ్యే అవ కాశం ఉందని, ఈ నిధులు రాగానే పెండింగ్ బిల్లు లన్నీ చెల్లిం చేం దుకు ముఖ్యమంత్రి సిద్ధంగా ఉన్నారన్నారు. ఎక్కడా ఎరువులు, విత్తనాల కొరత లేకుండా చర్యలు చేపట్టామని చెప్పారు. ప్రధానంగా నెల్లూరు పెన్నా, మేకపాటి గౌతంరెడ్డి సంగం బ్యారేజీలను ముఖ్యమంత్రి జాతికి అంకితం చేయడంతో రైతాంగానికి ఎక్కడా ఇబ్బంది లేకుండా పుష్కలంగా సాగునీరు అందుతోందని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి విద్యార్థులకు విజయ దీపికలను తిరిగి అందించేందుకు చర్యలు చేపట్టిన జడ్పీ చైర్మన్ ఆనం అరుణమ్మకు మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీలు బల్లి కల్యాణ్ చక్రవర్తి,విఠపు బాలసుబ్రహ్మణ్యం, వాకాటి నారాయణ రెడ్డి, గూడూరు ఎమ్మెల్యే వరప్రసాద్, ఎన్డిసిసి చైర్మన్కామిరెడ్డి సత్యనారాయణ, డిఎంహెచ్ఓ పెంచలయ్య, ఇరిగేషన్ సిఇ హరినారాయణరెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సుధాకర్ రాజు, మత్స్యశాఖ జెడి నాగేశ్వరరావు, డిఆర్‌డివో ద్వామా పీడీలు సాంబశివ రెడ్డి, వెంకట్రావు సమగ్ర శిక్ష ఎపిసి ఉషారాణి, ఆర్‌డబ్ల్యుఎస్, పంచాయతీరాజ్, ఆర్అండ్‌బి ఎస్ఈలు రంగవరప్రసాద్, అశోక్ కుమార్, గంగాధర్, హౌసింగ్, ఎపిఐఎంపిపీడీలువెంకట దాస్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

హౌసింగ్ బోర్డ్ కాలనీలో పర్యటించిన ఎమ్మెల్యే కోటంరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా నేడు నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 28వ డివిజన్, హౌసింగ్ బోర్డు కాలనీ నుండి ప్రారంభించిన నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తీరుపై ఆరాతీస్తూ ముందుకు సాగిన గడప గడపకు మన ప్రభుత్వంను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 28వ డివిజన్ కార్పొరేటర్ అహల్య, డివిజన్ అధ్యక్షులు సాయి సునీల్, స్థానిక వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

కళ్యాణ మండపంకు శంకుస్థాపన

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు రూరల్ నియోజక వర్గ పరిధిలోని 23వ డివిజన్ గంగమ్మ తల్లి దేవస్థానం వద్ద నూతన కళ్యాణ మండపంకు వైసీపీ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, నగర మేయర్ పోట్లూరు స్రవంతి తదిత రులు శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ దుద్దుగుంట శ్రీనివాసులు రెడ్డి, ఇన్‌చార్జి పాతపాటి ప్రభాకర్ రెడ్డి, 24వ డివిజన్ అధ్యక్షులు అరవ శ్రీనివాసులు, 22వ డివిజన్ కార్పొరేటర్ మూలే విజయభాస్కర్ రెడ్డి, జయవర్ధన్, గంగమ్మ తల్లి దేవస్థానం కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కావలి ఎమ్మెల్యే అరాచకాలు పెచ్చుమీరుతున్నాయి: బీజేపీ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ఆగడాలు రోజురోజుకు పెచ్చుమీ రుతున్నాయని బిజెపి జిల్లా అధ్యక్షులు భరత్ కుమార్ ఆరో పిం చారు. నెల్లూరు నగరంలోని బిజేపీ కార్యాలయంలో శు క్రవారం ఏర్పాటు చేసిన విలేక రుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దళితులపై ఎమ్మెల్యే అరా చకాలు చేయ డం తగరన్నారు. జీవో నెంబర్ 1 తీసుకుని వచ్చి ప్రతిపక్షాల గొంతు నొక్కేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. ప్రతిపక్షాలను చూసి ముఖ్యమంత్రి జగన్మోహ న్ రెడ్డి బెంబేలెత్తుతున్నారని ఎద్దేవా చేశారు. ప్రభుత్వం పేదవారికి సరఫరా చేస్తున్న బియ్యం ను కొంత మంది బడా వ్యక్తులు బొక్కుతున్నారని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బర్రె శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శి కుడుముల గిరి, కుమార్ గౌడ్ , సీనియర్ నేత రోశయ్య, అశోక్ నాయుడు, డాంగే నాయుడు పాల్గొన్నారు.

సేవామూర్తి కి పురస్కారం

విశాలాంధ్ర - ఉలవపాడు :మండలం లోని ప్రజలకు చిన్న పెద్ద అందరికి మన మనిషి అనే భావన తో పరిచితుడు డాక్టర్ సతీష్ ఆయన చేసే వైద్యం చక్కని పలకరింపు ఉన్న సేవా తత్పరత ఆయన సహజ లక్షణాలు అయితే పది మందికి సహాయం చేయడం అందరూ బాగుండాలనే తత్వంతో ప్రతి పేదవాడికి వైద్యం అందించడం లో ఉలవపాడు వైద్యాలయం స్థాయినే నాలుగు వైపులా విస్తరించేందుకు తాను చేస్తున్న కృషి కి గణతంత్ర దినోత్సవ వేడుకల్లో నెల్లూరు కలెక్టర్ చక్రధర్ చేతుల మీద పురస్కారం అందుకోవడంతో ఆయన అభిమానుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. ఆయన ఎంపిక చేసిన అధికా రులపై ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. మండలంలో మరి కొంత మందికి కూడా పురస్కా రాలు వచ్చినప్పటికీ డాక్టర్ సతీష్‌కు పురస్కారం రావడం తో నిజమైన వ్యక్తి ని గుర్తించారు. అంటూ నెట్టింట మారుమోగిపోతోంది. అయితే ఇప్పటికే ఎన్నో సేవా కార్యక్రమాలలో ముందుండే డాక్టర్ సతీష్‌కి మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించ టానికి అన్ని విధాలా సహాయకరంగా ఉంటామని మండల లోని ఆయన అభిమానులు ఈ సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

మాధవికి అవార్డు ప్రదానం

విశాలాంధ్ర- కలువాయి : కలవాయి మండలంలోని సచివాలయం 3 లో సోషల్ వెల్ఫేర్ లోవిధుల నిర్వహిస్తున్న కె.మాధవికి విధుల పట్ల అంకిత భావంతో పనిచేసి నందుకు గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని కలెక్టర్ కెవిఎన్ చక్రధర్ బాబు చేతుల మీదుగా అవార్డు ప్రదానం చేశారు.

శ్మశానం స్థలం ఆక్రమిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: శ్మశానం స్థలం ఆక్రమిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని యానాదుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు, ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు కెసి పెంచలయ్య, నెల్లూరు జిల్లా విడవలూరు మండలం ముదివర్తి గాంధీనగర్ ఎస్‌టి కాలనీ లో గిరిజనులకు కేటాయించిన శ్మశానం స్థలాన్ని ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని యానాదుల సంక్షేమ సంఘం డిమాండ్ చేసింది. ఈ సమస్యను స్థానికులు సంక్షేమ సంఘం దృష్టికి తీసుకురాగా, సంక్షేమ సంఘం బృందం ఈ రోజు గ్రామానికి వెళ్లి పరిశీలించింది. అనంతరం ఈ విషయాన్ని కావలి ఆర్‌డివో దృష్టికి తీసుకెళ్లగా, వెంటనే చర్యలు తీసుకోవాలని విడవలూరు తహశీల్దారుని ఆదేశించారు. ఈ మేరకు తహశీల్దారుకి రాత పూర్వకంగా ఫిర్యా దు చేశారు. ఈ కార్యక్ర మంలో రాష్ట్ర అధ్యక్షులు కెసి పెంచలయ్య, జిల్లా అధ్యక్షులు తిరివీధి సతీష్ చంద్ర, మహిళా అధ్యక్షు రాలు చెంబేటి ఉష, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పుత్తూ రు శ్రీనివాసరావు, జిల్లా ఉపాధ్యక్షులు బడుగు పోలయ్య, యాటగిరి వెంకయ్య, అంజయ్య, దయాకర్, తలపలధనయ్య, తిరంశెట్టి నాగేంద్ర, పాముల లక్ష్మి పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో గేదెలు మృతి

విశాలాంధ్ర- నెల్లూరు: కలిగిరి మండలంలోని దుబాగుంట గ్రామ సమీపంలో బట్టు మాల్యాద్రి అనే రైతుకు చెందిన ఐదు గేదెలు విద్యుత్ షాక్‌తో మృతి చెందాయి. సుమారుగా ఐదు పాడి పశువుల విలువ ఐదు లక్షలు నష్టం వాటిల్లింది. రెండు నెలల నుండి 11కెవి విద్యుత్ లైను కింద పడి పోయి వుందని గ్రామస్తులు విద్యుత్ శాఖ అధికారులకు తెలిపినా పట్టించు కోక పోవడం ట్రాన్స్ కో అధికారులు నిర్లక్ష్యం వల్లనే ఈ ప్రమాదం జరిగిందిని స్థానికులు తెలిపారు. ప్రభుత్వం, విద్యుత్ శాఖ వాళ్ళు స్పందించి న్యాయం చేయాలని గేదెల యజమాని కోరారు.

అంతర్రాష్ట్రఫుట్‌బాలు పోటీలు ప్రారంభం

విశాలాంధ్ర- బిట్రగుంట: బిట్రగుం ట ఫుట్‌బాలు క్లబ్ ఆధ్వర్యంలో రైల్వే సెవెన్స్ క్రీడా మైదానంలో ఈనెల 27వ తేదీ నుండి 29 వరకు నిర్వ హించనున్న అంతర్రాష్ట్ర ఫుట్‌బాలు పోటీలను శుక్రవారం బోగోలు మండల తహశీల్దార్ ఆనాటి లక్ష్మీ నారాయణ రోమన్ క్యాథలిక్ చర్చ్ ఫాదర్ పౌల్ తోకలిసి ప్రారంభిం చారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, చెన్నై, కర్ణాటక రాష్ట్రాల నుండి 20 జట్లు ఈ పోటీలలో పాల్గొన నుండగా తొలిరోజు ఖమ్మం, గద్వాల్ జట్లు తలపడ్డాయి. క్రీడలలో గెలుపొందిన జట్లకు ప్రథమ బహుమతి 30 వేల రూపాయలు, మలిశెట్టి శ్రీనివాసులు ద్వితీయ బహుమతి 20 వేలు, వైసీపీ యువత అధ్యక్షుడు మేకల శ్రీనివాసులు తృతీయ బహుమతి 10వేలుల బోగిరిమోజస్ జ్ఞాపకార్థం వారి మనవడు బోగిరి ప్రభాకర్ బహూక రించనున్నారని నిర్వాహకుడు మేకలకిరణ్ తెలిపారు. క్రీడలలోఉత్తమప్రతిభ కనపరిచిన క్రీడాకారు లకు ప్రత్యేక బహుమతులు షీల్డ్స్, మెమెంటోలు అందజేస్తారన్నారు. ఈ కార్యక్ర మంలో ఎంపీటీసీ ఏకే సుందరరాజు, మైనారిటీ నాయకుడు షమీవుల్లా , సీనియర్ ఫుట్‌బాలు క్రీడాకారుడు ఉల్లుథామస్, ఎస్దాని, మోహన్, సుభాని ఫుట్‌బాలు క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

ఉత్తమ ఎంఈఓ అవార్డు గ్రహీతకు సన్మానం

విశాలాంధ్ర- వలేటివారి పాలెం: రిపబ్లిక్ డే సంద ర్భంగా ఎస్ పి ఎస్ ఆర్ నెల్లూరు జిల్లాలో విద్యా శాఖలో విశిష్ట సేవలు అందించినందుకు ఉత్తమ ఎంఈఓ గా అవార్డు పొందినందుకు ఎస్టియు ఉలేటివారిపాలెం మండల శాఖ ఎంఈఓ కే రవికుమార్‌ని సన్మానించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ తాను ఎంఈఓ గా విధులు నిర్వహిస్తున్న మూడు మండలాలైన ఉలేట వారిపాలెం, లింగసముద్రం, కొండాపురం మండలాలలో విద్యావస్థను బలోపేతం చేయడానికి, నా విధులు పట్ల ఇంకా గౌరవం, బాధ్యత పెరిగిందన్నారు. ఈ కార్యక్ర మంలో ఎస్టియు రాష్ట్ర కార్యదర్శి వై అశోక్ బాబు, వలేటివారిపాలెం మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కేపీ జాన్సన్, కొనిజేటి శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు ముల్లూరు మల్లికార్జున, మండల కార్యదర్శి పికిలి కిష్టయ్య, పెరుగు శంకరయ్య పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన బొల్లినేని

విశాలాంధ్ర - నెల్లూరు: కలిగిరి మండలంలోని పెద్దపాడు గ్రామ వాస్తవ్య లు మాజీ సర్పంచ్ చావా బ్రహ్మానందం కుమార్తె వివాహం కావలి శ్రీదేవి కన్వేన్షన్ కల్యాణ మండపంలో జరుగు తున్న సందర్భంగా ఉదయగిరి నియోజకవర్గ టీడీపీ నాయకులు, మాజీ శాసన సభ్యులు, ఇంచార్జ్ బొల్లినేని వెంకటరామారావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమం లో కావలి, ఉదయ గిరి నియోజకవర్గ టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

యువ న్యాయవాదికి ఉత్తమ సేవా పురస్కారం

విశాలాంధ్ర- నెల్లూరు కార్పొరేషన్: నెల్లూరుకు చెందిన యువ న్యాయవాది, హైకోర్టు లైఫ్ మెంబర్ ఇర్ల వెంకట రమణయ్యకు ఉత్తమ సేవా పురస్కారం లభించింది. కరోనా సమ యంలో ఇర్ల వెంకట రమణయ్య పలు సేవా కార్యక్రమా లు నిర్వహించారు. తనకున్న దానిలోనే ఇతరులకు సాయపడడం వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహి స్తున్నారు. ఈ నేపథ్యంలో ఆయన రిపబ్లిక్ డే సందర్భంగా ఉత్తమ సేవా పురస్కారం కలెక్టర్ చక్రధర్ బాబు నుంచి అందుకున్నారు. కలెక్టర్ చక్రధర్ బాబు యువ న్యాయవాది ఇర్ల వెంకట రమణయ్యను అభినందించారు.

లోకేష్ పాదయాత్ర విజయవంతం కావాలని పూజలు

విశాలాంధ్ర -మనుబోలు: కుప్పం లో నేటి నుండి నారా లోకేష్ తలపెట్టిన పాదయాత్ర దిగ్విజంగా సాగాలని కోరుతూ తిరుపతి పార్ల మెంట్ టిడిపి ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామిరెడ్డి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు నూట ఒక్క టెంకాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆదేశాల మేరకు లోకేష్ పాదయాత్రకు మద్దతుగా టిడిపి తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామిరెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం మనుబోలు గ్రామంలోని మనుబోలమ్మ, నాగురమ్మ, గంగమ్మ దేవాలయాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పూజారి సుబ్రహ్మణ్యం శర్మ ప్రత్యేక పూజలు చేశారు. నారా లోకేష్ పాదయాత్ర విజయవంతం కొరకు గ్రామ దేవత ఆశీస్సుల కోసం 101 టెంకాయలు కొట్టడం విశేషం. ఈ కార్యక్రమంలో టిడిపి రైతు కార్యదర్శి రాయపాటి కిరణ్ కుమార్. సిపిఎం నుండి టిడిపిలో చేరిన ఆసం సురేష్ మీడియాతో నారా లోకేష్ బాబు పాద యాత్ర పట్ల మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పచ్చిపాల లక్ష్మణ రెడ్డి చే రెడ్డి పద్మనాభ రెడ్డి, మారం రెడ్డి రమణారెడ్డి, నరకర్ల వెంకయ్య, కన్నా సుబ్బయ్య, చింతల వెంకటేశ్వర్లు, రావుల అంకయ్య, కలికి సుధీర్ రెడ్డి, బి.కోటిరెడ్డి, శశి కుమార్ రెడ్డి, నాగభూషణం మస్తాన్ శ్రీధర్, పవన్ పిడూరు సురేష్, రవి, అడపాల సునోదు కుమార్, పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు పాల్గొన్నారు. నారా లోకేష్ కు మద్దతుగా మహారాష్ట్రలోని షిరిడి సాయిబాబా దేవాలయంలో కాగితాలపూరు చెందిన టిడిపి యువ నాయకుడు చల్లగిరి ప్రేమ్ కుమార్ అలియాస్ చల్లగిరి చిట్టిబాబు శుక్రవారం ఉదయం ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మీడియాకు షిరిడి సాయిబాబాకు పూజలు చేసిన విషయాన్ని వెల్లడించారు.

సేంద్రియ ఎరువులతో భూమి సారవంతం

విశాలాంధ్ర- వలేటివారిపాలెం: సేంద్రియ ఎరువులు వాడకంతో భూమి సారవంతంగా ఉండడమే కాకుండా అధికదిగుబడి వస్తుందని లింగపాలెం పంచాయతీ కార్యదర్శి రాంబాబు ఒక ప్రకటన ద్వారా రైతులకు తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ సేంద్రియ వ్యవసాయం చేసే రైతులు లింగపాలెం పంచాయతీలోని ఎస్ డబ్ల్యూపీసీ నందు తడిచెత్త ను పొడి చెత్తను వేరుచేసి దాన్ని వానపాముల ద్వారా ఎరువును తయారు చేశామన్నారు. ఈ వానపాములు ఎరువు బైట మార్కెట్ లో కేజీ 11రూపాయలు ఉండగా సేంద్రియ వ్యవసాయం ను ప్రోత్సహించే ఉద్దేశంతో రైతులకు కేజీ 6 రూపాయలకు అందించాలని నిర్ణయించామన్నారు. కావలసిన రైతులు లింగపాలెం పంచాయతీ ఆఫీసు లో సంప్రదించి వర్మీ కంపోస్ట్ ఎరువును పొందవచ్చున్నారు.

ఘనంగా రోడ్డు భద్రతా వారోత్సవాలు

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు ఆర్టీసి డిపో మేనేజర్ వై అనిల్ కుమార్ డిపోలో రోడ్డు భద్రాత వారోత్సవాలను శుక్రవారం ప్రారంభోత్సవ కార్యక్రమ సమావేశం నిర్వహించా రు ఈ కార్యక్రమానిక ముఖ్య అతి థిలుగా రాపూరు సబ్ ట్రెజరీ అధికారి,పోలీస్ ఎఎస్ఐ వేంకటేశ్వరరావు, పాల్గొన్న సమావేశంలో డిపో సిబ్బంది, డ్రైవర్లు, కండక్టర్లకు, ప్రయాణికుల భద్రత మన కర్తవ్యం అని డిపో మేనేజర్ అనిల్ కుమార్ తెలిపారు. బయటకంటే డిపోలో ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని, బస్టాండ్‌కి బండి వ చ్చినప్పుడు ప్రయాణికులు బస్సు ముందు నుంచి పోవడం, బస్సు బయలు దేరేటప్పుడు, వెనుకకు వచ్చునప్పుడు జరుగుతున్నాయని కండక్టర్ డ్రైవర్ కు సూచనలు తెలిపితే ప్రమా దాలను అరికట్టవచ్చునని, డ్రైవర్లు టెన్షతో డ్రైవింగ్ చేయకూడదన్నారు. ,అందుకే వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి డ్యూటీ టైమ్ లో టెన్షన్ పడే విధంగా వ్యవహరించ కుండా తగు సూచనలు తెలుపుతున్నామన్నారు. బస్సు బయలుదేరినప్పుడు ఎదుటి వాహనం ను గమనించాలని ఎదుటి వాహనంను గమనించి వెళ్లాలన్నారు. వారం రోజులు జరిగే రోడ్డు భద్రతా కార్యక్రమాల్లో డ్రైవర్లకు, కండక్టర్లకు, మెకానిక్‌లకు, బస్సు ల పట్ల, ప్రయాణికులకు సురిక్షత, సుఖమైన ప్రయాణం చేసేలా పలు సూచన లు, భద్ర తా పరంగా పలు అంశాలను తెలుపుతామన్నారు. సబ్ ట్రెజరర్ అధికారి మాట్లాడుతు నా ఉద్యోగరీత్యా ఆర్టీసి లోనె ప్రయాణిస్తు న్నానని ఇప్పటి వరకు ఎటువంటి ఇ బ్బందులు కలగలేదని, బస్సులో ప్రయాణికులు బస్సు ఎక్కి నప్పటి నుండి గమ్యం చేరేవర కు డ్రైవరే వారికి రక్షణ అని అ ది ప్రతి డ్రైవర్ గుర్తించు కోవాలన్నారు. ఎఎస్ఐ వేంకటేశ్వరరా వు మాట్లాడుతూ బస్సు బయలు దేరేటప్పుడు, ప్రయాణికులు అపినప్పుడు ఒక పక్కకు అపడం మంచిదని, లేకపోతే వెనుక వస్తున్న వాహనాలకు ఇబ్బంది అవుతుందని అది ప్రతి డ్రైవర్ గుర్తించు కోవాలని, డ్యూటీ కి వచ్చేటప్పుడు టెన్షన్ లేకుండా డ్యూటి చెయడం మంచిదని తెలిపారు. డిపో యూనియన్ అసోసియేషన్ నాయకులు కూడా పలు సూచనలను, పలు విషయాలను బస్సుల భద్రత పై కూడా డిపో మేనేజర్ అనిల్ కుమార్ కు కూడా తెలిపారు.

లోకేష్ పాదయాత్ర దిగ్విజయం కావాలని దర్గాలో పూజలు

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు లోని ప్రముఖ దర్గా ఇస్మాయిల్ షా, నూర్షావలి దర్గా ప్రాంగణంలో శుక్రవారం ఉదయం 11 గంటలకు యువనేత, మాజీ మంత్రి నారా లో కేష్ పాదయాత్ర దిగ్విజయంగా సాగాలని ప్రత్యేక పూజలు నిర్వ హించారు. టిడిపి పార్లమెంటు మైనార్టీ ఉపాధ్యక్షులు, రాపూరు పట్టణం అధ్యక్షులు షేక్ ముక్తార్,మండల ఉపాధ్యక్షు లు ఖాజామోహ ద్దిన్ తెలిపారు. ఈ సంద ర్భంగా ముక్తార్ మాట్లాడుతూ కుప్పం నుంచి 400 రోజులు 4వేల కిలో మీటర్లు పాదయాత్ర చేస్తున్న సందర్భంగా వెంకటగిరి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, ఇన్చార్జి కురుగొండ్ల రామకృష్ణ ఆదేశా ల మేరకు రాపూరు పట్టణంలోని ప్రముఖ దర్గాలు అయిన ఇ స్మాయిల్ షా, నూర్షావ లి దర్గాల ప్రాంగణంలో మండల ముస్లిం మైనారిటీలు పాల్గొని నారా లోకేష్ బాబు పాదయాత్ర విజయవంతం అవ్వాల ని కుప్పం నుంచి ఇచ్చాపురం వర కు అన్ని విధాల గా పాదయత్ర జయప్రదం కావాలని ఆయన ఆరో గ్యంగా ఉండాలని ముస్లిం మైనార్టీలు మత పెద్దలు దర్గా లొ ప్రార్ధన చేశారు. అదేకాకుండా హిందూ ముస్లిం సోదరులు కూ డా కలిసి రాపూరు పట్టణం లో ఉన్న వినాయక స్వామి గుడిలో 101 టెంకా యలు కొట్టి ప్రార్థన చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండ ల ఉపాధ్యక్షులు సయ్యద్ ఖాజా మొహనుద్దిన్ మైనార్టీ అధ్యక్షులు గౌస్ బాషా మైనార్టీ ఉపాధ్యక్షులు రెహ మా న్, పట్టణ ఉ పాధ్యక్షులు గజరావేణుగోపాల్, ప్రధాన కార్యదర్శి సంకల పాపయ్య, నియోజక వర్గ తెలుగు యువ త ఉపాధ్యక్షులు అహ్మద్ మహేష్, బాలయ్య బత్తుల సా యిహర్షత్, అంజద్, లతీఫ్, బాలకృష్ణ, బాలయ్య, నరసయ్య శివ సికిందర్ పైరోస్ అఫ్రోజ్ మౌలాలి నరసింహులు పెంచలయ్య పెద్ద పెంచల య్య, మెంటా నారాయణ, రసూల్ అహ్మద్,షఫీ,షా కీర్, కోటి ఖాదర్ బాషా, టిడిపి నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారని షేక్ ముక్తార్ తెలిపారు.

యువగళం విజయవంతం కావాలి: టిడిపి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ప్రాణాలకు తెగించే టీడీపీ సైన్యాన్ని వైసీపీ వాళ్లు ఏమీ చేయలేరని లోకేష్ యాత్రలో వైసీపీ పిచ్చిపిచ్చి చేష్టలు చేస్తే తీవ్రపరిణామాలు తప్పవని నెల్లూరు నగర టీడీపీ ఇంచార్జి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి అన్నారు. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పాదయాత్ర విజయవంతం కావాలని నెల్లూరు నగర టీడీపీ ఇంచార్జి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి రంగనాయకుల స్వామి గుడిలో ప్రతేక పూజలు నిర్వహించారు. ప్రాణాలకు తెగించే టీడీపీ సైన్యాన్ని వైసీపీ వాళ్ల ఏమీ చేయలేరని వైపీపీ నేతలు డబ్బుకోసమే పని చేస్తారని విమర్శించారు. అయితే శ్రీనివాసు లురెడ్డి కొంతకాలంగా కాళ్లకు దెబ్బతగలడంతో ఇంటిలోని విశ్రాంతి పొందుతున్నారు. ఈ నేపథ్యంలో డాక్టర్ల మాటలు సైతం లెక్కచేయకుండా లోకేష్ పాదయాత్ర సజావుగా సాగాలని గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కోటంరెడి శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ.. త్వరలోనే తాను ప్రజా క్షేత్రంలోకి వచ్చి టీడీపీ కార్యక్రమాలకు హాజరవుతానని చెప్పారు. తన కాళ్లు బాగున్నాలేకున్న టీడీపీ గెలుపుకోసం నడుస్తూనే ఉంటాయన్నారు. డాక్టర్ల మాటలు సైతం లెక్కచేయకుండా తమ నాయకుడి కోసం టీడీపీ పార్టీ అధికారం కోసం, రంగనాయకుల స్వామి గుడిలో పూజలు చేశానన్నారు. అమరావతి రైతుల కోసం, కార్మికులకు, మహిళలకు, విద్యార్థులకు న్యాయం జరగాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలన్నారు. ఎన్నికల్లో వైసీపీకి 10సీట్లు కూడా రాబోవని జోష్యం చెప్పారు. లోకేష్ పాదయాత్రలో వైపీపీ నేతలు పిచ్చిపిచ్చి చేష్టలు చేసి యాత్రను అడ్డుకోవాలని ప్రయత్నిస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి హెచ్చరించారు.

మాజీ మంత్రి అనిల్ అవినీతికి పరాకాష్ట

మాజీ మంత్రి అనిల్ కోట్ల రూపా యలు ఖర్చు చేసి ఇల్లు నిర్మించుకుని ప్రజలను గాలికి వదిలేశారని దుయ్య బట్టారు. టీడీపీ హయాంలో నారాయ ణ మంత్రిగా ఉన్నప్పుడు నిర్మించిన టిడ్కో ఇళ్లను నేటికి లబ్ధిదారులకు అందించలేక పోయిన దగా ప్రభుత్వం వైసీపీదన్నారు. లోకేష్ పాదయాత్ర పూర్తి చేసుకుని చంద్రబాబును ముఖ్యమంత్రి చేసుకుం టామన్నారు. లేఅవుట్‌లు, ఇసుక, కాలవల పేరుతో అనిల్ నెల్లూరును దోచేశాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. డబ్బుంతా వైసీపీ నేతల వద్దే ఉందని ప్రజలకు నిత్యవసర ధరలు పెంచి ప్రజలు వద్ద కూడా దోచుకోడం మొదలు పెట్టారని మండిపడ్డారు. తనపై దాడి చేసినంత మాత్రాన భయపడేది లేదన్నారు. లోకేష్ పాదయాత్రకు పెట్టిన షరత్తులు మరే ఎక్కడా లేవన్నారు. వైసీపీ ప్రభుత్వంలో ఏ ఒక్క కులానికి మేలు జరగలేదన్నారు. టీడీపీ హయాంలోనే అన్నికులాలకు అభివృద్ధి జరిగిందన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత నెల్లూరుకు పదిశాతం కూడా అభివృద్ధి చెందలేదన్నారు. వైసీపీ పంచి పనులు చేయకుండా చంపడం. నరకడం, కార్లతో గుద్దించడం వంటి విక్రత చేట్టలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. పెన్నానదిలోని ఇసుక ఇతర రాష్ట్రాలకు తరలిపోతుందని కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు వెంకయ్య యాదవ్ ,ఇక్బాల్, రియాజ్, బ్రహ్మం గుప్తా, విజేత రెడ్డి,జాఫర్ షరీఫ్, మామిడాల మధు,పుట్టా అజయ్ రెడ్డి, కువ్వారపు బాలాజీ, మీదురీ ప్రశాంత్,జహీర్,పెంచల్ నాయుడు, ఆకుల హనుమంతరావు, టి ఖాదర్ భాషా, తంబీ సుజన్ కుమార్, నాగేంద్ర కాపీర్ రేవతి ,కమ్మ కళ్యాణి పాల్గొన్నారు.

విఎస్‌యులో సెక్యూరిటీస్ మార్కెట్ పై అవగాహన సదస్సు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: విక్రమ సింహపురి విశ్వవిద్యాలయంలో ప్లేస్మెంట్ కెరీర్ కౌన్సిల్ విభాగం సెక్రటరీ డాక్టర్ సాయి స్రవంతి అధ్వర్యంలో ఫైనాన్షియల్ ఎడ్యుకేషన్ ఆన్ ఇండియన్ సెక్యూరిటి మార్కెట్అనే అంశంపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ సుందరవల్లి , రిజిస్ట్రార్ డాక్టర్ రామచంద్ర రెడ్డి , ఇన్చార్జి ప్రిన్సిపల్ వీరారెడ్డి, ప్లేస్మెంట్ అండ్ కెరీర్ కౌన్సిల్ సెక్రటరీ డాక్టర్ సాయి స్రవంతి సదస్సుకు వక్తగా కేఎల్ యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ నరేంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపకులపతి సుందరవల్లి మాట్లాడుతూ విద్యార్థులకు ఇలాంటి సదస్సులు నిర్వహించడం వల్ల భవిష్యత్తులో వారు దేశ ఆర్థిక అభివృద్ధిలో దోహదపడతారని తెలిపారు. ప్రపంచంలోనే భారత దేశ ఆర్థిక వ్యవస్థ పెట్టుబడులకు మంచి వేదిక అవుతుందని తెలిపారు.రిజిస్ట్రార్ రామచంద్రారెడ్డి మాట్లాడుతూ ఇలాంటి అవగాహన సదస్సులను విద్యార్థిని విద్యార్థులు ఉపయోగించుకోవాలని సూచించారు. ముఖ్య వక్త నరేంద్ర అనేక అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. స్టాక్ మార్కెట్లో ఏ విధంగా పెట్టుబడులు పెట్టాలి అని వివరించారు. అవగాహన సదస్సులు నిర్వహించడం వల్ల భారతదేశంలో గత రెండు సంవత్సరాల్లో అనేకమంది సెక్యూరిటీ మార్కెట్లో పెట్టుబడులపై ఆసక్తి చూపుతున్నారని తెలిపారు. ప్లేస్మెంట్ అండ్ కెరీర్ కౌన్సిల్ సెల్ సెక్రటరీ డాక్టర్ సాయి స్రవంతి మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు యూనివర్సిటీలో చదువుకునే సమయంలో వారికి ఉద్యోగాలు వచ్చేలా కృషి చేస్తున్నామని తెలిపారు. ఇలాంటి అవగాహన సదస్సులు యూనివర్సిటీలో అనేక అంశాలపై భవిష్యత్తులో నిర్వహిస్తామని తెలిపారు. భవిష్యత్తులో ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు జాబ్ మేళాలు నిర్వహిస్తామని తెలిపారు.